రిజిష్టర్డు నెం. ఎ-228



కృష్ణా జిల్లా రాజపత్రము

అ సా ధా ర ణ ము

అధికారమువలన ప్రచురించబడినది.

నెం. 3(2) మచిలీపట్టణం, 2014వ సంవత్సరము, మార్చి నెల, 18వ తేది, మంగళ వారము

FORM No.-7

(Notice of sale of factory and surrounding land located in R.S. No. 83/1,2,3, measuring AC. 5.00 Cents in Veeravalli Village, Bapulapadu Mandal, owned by M/s. Krishna Agro Fural Chemicals (P) Ltd., Veeravalli (Issued under Section 36 of the Revenue Recovery Act, 1864. A.P. Act. 1X of 1961).

It is here by noticed that the facatory belonging to M/s. Krishna Agro fural Chemicals (P) Ltd., Veeravalli Village, Bapulapadu Mandal, Krishna District, constructed in a land of extent AC. 5-00 Cents in R.S. No. 83/1,2,3, will be sold by public auction on 26-03-2014 (Or other day to which the sale may be adjourned) at the following place and time and the said factory along with the surrounding land will be knocked down to the highest bidder. The said auction sale is intended to recover the APGS Tax arrear of Rs. 72,876/- for the years 1996-97,2001-2002 and CS Tax arrears of Rs. 4030364/- due from the dealer for the years 1997-98 to 2002-2003 & 2005-2006 to 2008-2009 as follows

YEAR	APGST	CST	TOTAL
1996-97	11694	-	11694
1997-98	-	503156	503156
1998-99	-	783801	783801
1999-00	-	632252	632252
2000-01	-	707796	707796
2001-02	61182	590486	651668
2002-03	-	470322	470322
2005-06	-	219871	219871
2006-07	-	95591	95591
2007-08	-	13762	13762
2008-09	-	13327	13327
TOTAL	72876	4030364	4103240

Where as a notice of demand for Rs.41,03,240/- in FORM-4 dated 29-04-2013 (demand prior to attachment of land issued under section 25 of the Revenue Recovery Act, 1864 was served on the Managing director and other directors of the company on 02-05-2013. There was no response from the dealers. The attachment notice in Form No. Vdated 11-06-2013 was also issued by the Deputy Commercial Tax Officer-1 Vuyyuru which was served on the director of the

company on 11-06-2013. The same was affixed to the front wall of the factory located in RS. No. 83/1,2,3, of Veeravalli Village, Bapulapadu Mandal, Krishna District on 07-11-2013 and the fact of attachment was openly proclaimed on the land attached on 11-06-2013 itself. The same was published in the Krishna District Gazette Extraordinary on 31-07-2013. A copy of the said Gazette Notification was also served on the directors of the company on 07-11-2013. The attachment was intended to satisfy the arrears of APGS Tax and CS Tax due of Rs. 41,03,240/- along with interest.

The present auction sale is also intended to recover the expenditure incurred on the attachment and the auction sale of the factory premises and any arrears due by the defaulters on the factory and the surroundings site to Village Panchayat / Revenue / Electricity Authorities etc.

PLACE OF AUCTION SALE:

M/s. Krishna Agro Fural Chemicals (P) Ltd.,
Veeravalli Village, Bapulapadu Mandal,
Krishna District.

Time : 11-00 A.M. on 26-03-2014 on WEDNESDAY (26th MARCH, 2014)

1. The amount due from the defaulters is Rs. 4103240/- (Rupees Forty One Lakhs Three Thousand Two Hundred and Forty only) under CST Act. 1956 and APGST Act. for the year 1996-97 to 2002-03 and 2005-06 to 2008-09. In addition to this amount the defaulters have to pay interest on the APGS Tax, CS Tax demanded in the demand notice dated 29-04-2013 in Form No. 4 of the Revenue Recovery Act, 1864. They have also to pay the expenditure incurred on the attachment and auction sale of the said property and all arrears on the said property like those due to the Village Panchayat/Revenue and Electricity Authorities etc.

2. Purchasers will be required to deposit 15% of the purchase money at the time of sale and it they fail to pay the remainder of the purchase money within 30 days from the day of sale, the money deposited by them shall be liable for forfeiture.

3. When such deposit shall not be made, nor the remaining purchase money paid up, the said factory alongwith the surrounding vacant site will be resold at the expense and risk of the first purchaser.

4.Persons bidding at the sale may be required to state in writing whether they bid on their own account or as agents, and in the latter case to deposit a written authority signed by their Principal, otherwise their bids may be rejected.

5. The sale shall be stayed if the defaulter or other person acting on his behalf or claiming an interest in the said factory premises tenders the full amount of the arrears of Sales Tax with interest and other charges as mentioned above, provided such tender be made before sunset on the day previous to that appointed for the sale (i.e. before sunset on 25-03-2014).

6. The sale will not be final until confirmed by the Deputy Commissioner of Commercial Taxes, Vijayawada II Division, Vijayawada (as all the powers of the Collector under the revenue Recovery Act, 1864 are vested in the Deputy Commissioner of Commercial taxes as per Section 17-C of the APGST Act, 1957) and a period of 30 days will be allowed between the sale and confirmation to admit of parties aggrieved by any proceedings in connection with such sales presenting appeals. On confirmation of the sale the said factory along with the surrounding vacant site will be registered in the name of the purchaser, and a certificate of sale signed and sealed by the Deputy Commissioner of Commercial taxes, Vijayawada II Division, Vijayawada will be granted to him.

7. It is to be distinctly understood that the Government are not responsible for errors either in the description of the property or in its estimated extent of value.

DETAILS OF THE PROPERTY PROPOSED TO BE SOLD IN OPEN AUCTION AT 11-00 A.M. ON 26-03-2014.

1. Place/Village Where the property located. : Veeravalli

2. Mandal : Bapulapadu Mandal
3. District : Krishna District
4.R.S.No. : 83/1, 83/2 and 83/3
5.Approximate total extent of land : AC. 5.00 Cents
6.Approximate market value of the site : Rs. 2,40,00,000/- @ 48,00,000/- per acre
7. Approximate total value of the factory and vacant site. : Rs. 2,40,00,000/-

BOUNDARIES:

1. Land Item : An extent of Ac. 0.28 Cents in a total extent of Ac. 4.56 Cents in R.S.No. 83/3 of Veeravalli.
NORTH : Own land of Sri Mathi Krishna Murthy, S/o Nagaiah.
SOUTH : Own land of Sri Mathi Krishna Murthy, S/o Nagaiah.
EAST : Veleru to Veeravalli Road.
WEST : Own land of Sri Mathi Krishna Murthy, S/o Nagaiah.

2. Land Item 2 : An extent of Ac. 2.00 Cents in a total extent of Ac. 4.56 Cents in R.S.No.83/3 of Veeravalli.
NORTH : Land of Sri Lanka Seetha Rama Dass and others.
SOUTH : Own land of Smt.Mathi Dronavathi, W/o Nagireddy.
EAST :Veleru to Veeravalli Road.
WEST : Land of Sri Dutta Srinivasa Rao S/o Late Dutta Seetharamaiah.

3.Land Item 3 : An extent of Ac. 0.72 in a total extent of Ac. 2.38 Cents in R.S. No. 83/1 and 83/2 respectively of Veeravalli.
NORTH : Own land of Sri Dutta Srinivasa Rao and others.
SOUTH : Own land of Sri Dutta Srinivasa Rao and others.
EAST : Own land of Sri Mathi Krishna Murthy, S/o Nagaiah.
WEST : Own land of Sri Dutta Srinivasa Rao and others.

4. Land Item 4 : A land of extent of Ac. 2.00 in a total extent of Ac. 4.56 Cents in R.S. No.83/3 of Veeravalli.
NORTH : Land of Sri Lanka Seetha Rama Dass and others.
SOUTH : Own land of Smt. Mathi Dronavathi, W/o Nagireddy.
EAST : Veleru to Veeravalli Road.
WEST : Own land of Sri Dutta Srinivasa Rao, S/o Late Dutta Seetharamaiah.

8. Amount of the arrears due from the defaulters : Rs. 41,03,240/- (Rupees Forty one Lakhs Three Thousand and two Hundred Forty only) towards APGST Tax and CS Tax for the years 1996-97 to 2002-03 and 2005-06 to 2008-2009 and the interest on the total arrear demanded in the notice dated 29-04-2013 issued by the DCTO, Vuyyuru in Form No. 4 of the Revenue Recovery Act, 1864 alongwith any outstanding dues payable to the Village Panchayat/Revenue/ Electricity Authorities etc. and the expenditure incurred on the attachment and the sale of the said factory alongwith the surrounding vacant site.

For any details, enquiries or explanations on the issues relating to the auction sale, the undersigned authority may be contacted during the office hours on any working day at his office located at Dr. No. 8-189, beside Srinivasa Theatre, Katauru Road, Vuyyuru, Krishna District or may be contacted over Office Phone No. 08676 233209 / Cell No. 9949990263.

Note: The land will be sold partly. (Unit wise as per the land items mentioned in Form-4 Gazette Notification.)

(Sd.),
DEPUTY COMMERCIAL TAX OFFICER-1,
VUYYURU CIRCLE.

VUYYURU,
Dated 10th February, 2014.

ఫా రం నెం. - 7
(ఫ్యాక్టరీ మరియు ఆవరణ అమ్మకము నోటీసు రెవెన్యూ రికవరీ చట్టం, 1864 (1961వ సం.రపు ఆంధ్రప్రదేశ్ చట్టం IX) యొక్క సెక్షన్ 36 ప్రకారము)

ఇందుమూలముగా యావన్మందికి తెలియ చేయునది ఏమనగా మెస్సర్స్ కృష్ణా ఆగ్రో ఫ్యూరల్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, వీరవల్లి, బాపులపాడు మండలం, కృష్ణా జిల్లావారు ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను చట్టం1957 మరియు కేంద్ర అమ్మకం పన్ను చట్టం 1956ల క్రింద బకాయిపడిన ఈ క్రింది బకాయిలు రాబట్టుకొనుటకు సదరు సంస్థ వారికి వీరవల్లి గ్రామములో గల సర్వే నెంబరు 83/1,2,3,లలో గల ఎ. 5-00 సెంటు్లభూమిలో నిర్మించబడిన కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామములోని ఫ్యాక్టరీ ఆవరణతో సహా యధావిధముగా ది. 26-03-2014 బుధవారం ఉదయం గం. 11-00లకు కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం , వీరవల్లి గ్రామంలో గల సర్వే నెం. 83/1,2,3,లో బహిరంగ వేలములో హెచ్చు మొత్తానికి పాడుకున్న పాటదారునకు అమ్మబడును.

కృష్ణా ఆగ్రో ఫ్యూరల్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు చెల్లించవలసిన బకాయిలు:

సంవత్సరము	ఆం.ప్ర జనరల్ సేల్స్‌టాక్స్	కేంద్ర అమ్మకం పన్ను	మొత్తము బకాయి
1996-97	11,694	---	11,694
1997-98	---	5,03,156	5,03,156
1998-99	---	7,83,801	7,83,801
1999-00	---	6,32,252	6,32,252
2000-01	---	7,07,796	7,07,796
2001-02	61,182	5,90,486	6,51,668
2002-03	---	4,70,322	4,70,322
2005-06	---	2,19,871	2,19,871
2006-07	---	95,591	95,591
2007-08	---	13,762	13,762
2008-09	---	13,327	13,327
మొత్తము	72876	4030364	4103240

సదరు ఫ్యాక్టరీ వారికి ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను చట్టం, 1957 మరియు కేంద్ర అమ్మకం పన్ను చట్టం 1956 క్రింద పన్ను బకాయిలు వెరశి రూ. 41,03,240/-లు వడ్డీతో సహా చెల్లించవలసినదిగా కోరుతూ ఉయ్యూరు ఉప వాణిజ్య పన్నుల అధికారి జారీ చేసిన ఫారం నెం 4, తేది 29-04-2013 సదరు కంపెనీ డైరెక్టర్లపై ది 2-5-2013న నే అమలు పరచబడినప్పటికి వారి నుండి ఎట్టి ప్రతి స్పందన రానందున సదరు ఫ్యాక్టరీని ఆవరణతో సహా జప్తు చేస్తూ ఉయ్యూరు ఉప వాణిజ్య పన్నుల అధికారి జారీచేసిన ఫారం నెం. 5, తేది 11-06-2013 సదరు కంపెనీ డైరక్టర్లకు ది. 11-06-2013న అమలు పరచబడి ఫ్యాక్టరీ ముందరి గోడపై అదేరోజున అతికించుట కూడా జరిగినది. మరియు ఫ్యాక్టరీ ఆవరణతో సహా జప్తు చేయబడిన విషయము అదేరోజున ఆ సందర్భముగా బహిరంగముగా ప్రకటించబడినది. అంతేకాక సదరు11-6-2013 తేదీ నాటి జప్తు నోటీసు కృష్ణాజిల్లా అసాధారణ రాజపత్రంలో ది 31-7-2013న ప్రచురించబడినది. సదరు గెజిట్ కాపీ కూడా కంపెనీ డైరక్టర్లపై ది. 7-11-2013 అమలు పరచబడినది.

ది. 26-03-2014 ఉదయం గం.11-00లకు కృష్ణాజిల్లా , బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామంలో గల సర్వే నెం. 83/1,2,3,లో జరుపబడనున్న ఈ వేలం మెస్సర్స్ కృష్ణాఆగ్రో ఫ్యూరల్ కెమికల్స్ (ప్రై) లిమిటెడ్, వీరవల్లి వారు బకాయిపడిన రూ. 41,03,240/-లు (అక్షరాల నలుబది ఒక్క లక్షల మూడు వేల రెండు వందల నలుబది రూపాయలు మాత్రము) వడ్డీతో సహా వసూలు చేయుటకు ఉద్దేశించబడినది.

వేలం జరుపబడు స్థలం:-కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామంలో గల సర్వే నెం. 83/1,2,3,లోని మెస్సర్స్ కృష్ణా ఆగ్రో ఫ్యూరల్ కెమికల్స్ (ప్రై) లిమిటెడ్, వీరవల్లి గ్రామం.

వేలం వేయబడు సమయం మరియు తేది:- ఉదయం గం.11-00లకు ది. 26-03-2014 బుధవారం.

2. బకాయిదారులు ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను చట్టం 1957 క్రింద పన్నుగా 1996-97 మరియు 2001-2002 సం.లకుగానూ రూ. 72,876/-లు మరియు కేంద్ర అమ్మకం పన్ను చట్టం 1956 క్రింద పన్నుగా 1997-98 నుండి 2002-2003 వరకు (6 సం.లకు) మరియు 2005-2006 నుండి 2008-2009 వరకు (4 సం.లు) మొత్తం 10 సం.లకు గాను రూ. 40,30,364/-లు మరియు రెవిన్యూ రికవరీ చట్టం 1864 క్రింద చెల్లించవలసిన బకాయి రూ. 41,03,240/- పైన వర్తించే రేట్లు ప్రకారం వేలం తేది వరకు చెల్లించదగు వడ్డీ, జప్తు తేదీ నుండి ఫ్యాక్టరీవారు

గ్రామ పంచాయితీ, రెవిన్యూ శాఖ మరియు విద్యుత్ శాఖలకు చెల్లించవలసిన బకాయిలు మరియు జప్తు మరియు వేలం నిర్వహణకు అయినఖర్చులు వగైరాలు రాబట్టు కొనుటకు ఈ వేలం ఉద్దేశించబడినది.

3. వేలం పాటలో పాల్గొని విజయవంతమైన పాటదారులు కొనుగోలు ధనంలో 15% మొత్తాన్ని ధరావత్తుగా చెల్లించవలెను. అత్యధిక మొత్తమునకు పాటపాడిన విజయ వంతమైన పాటదారు కొనుగోలు ధనంలో ధరావత్తుగా చెల్లించిన ధనం పోను మిగిలిన మొత్తాన్ని ఆ రోజు నుండి ముప్పది దినములలోగా చెల్లించుటలో విఫలమైన యెడల ఆ వ్యక్తి చెల్లించిన ధరావత్తు సొమ్ము ప్రభుత్వమునకు జమ చేయబడును. పాట రద్దుపరచబడిన యెడల పాటదారు చెల్లించిన ధరావత్తు సొమ్ము ఎట్టి పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు. పాటలో సఫలం కానట్టి పాటదారులకు అనంతరం ధరావత్తు సొమ్ము వాపసు చేయబడును.

4. వేలం పాటలో చెల్లించిన ధరావత్తు సొమ్ము పోను మిగిలిన కొనుగోలు మొత్తంను 30 దినములలో చెల్లించుటకు కొనుగోలుదారు విఫలం అయినట్లైతే అట్టి కొనుగోలుదారు యొక్క ఖర్చుపై ఫ్యాక్టరీ అమ్మకమునకు తిరిగి వేలం నిర్వహించబడును.

5. వేలం పాటలో పాల్గొనుటకు వచ్చినవారు తాము తమ కొరకు స్వయంగానే వేలం పాటలో పాల్గొనుచున్నారో లేక వేరెవరి తరఫున అయినా ప్రతినిధిగా పాల్గొనుచున్నారో ముందుగానే వ్రాతపూర్వకంగా తెలియపరచాలి. వేరొకరి తరపున ప్రతినిధిగా వేలంలో పాల్గొనదలచినట్లైతే అట్టివారి నుండి పొందిన అధీకృత అనుమతి పత్రం దాఖలు చేయాలి. లేనట్లైతే వారు వేలం పాటలో పాల్గొనే వీలుండదు.

6. బకాయిదారులుగాని వారి ప్రతినిధిగాని లేక పై ఆస్థి విషయమై ఆసక్తి కలవారుగాని పైన తెలిపిన పన్ను మరియు సెస్సు మొత్తము మరియు మొత్తం బకాయిపై అయిన వడ్డీ, జప్తునకు మరియు వేలమునకు అయిన ఖర్చుల మొత్తము మరియు సదరు ఫ్యాక్టరీ తాలూకు గ్రామ పంచాయితి, రెవిన్యూశాఖ, విద్యుత్‌శాఖ వగైరాలకు చెల్లించవలసిన బకాయిలు ఏమైనా వున్నట్లయితే వాటితో సహా సదరు మొత్తంను చెల్లించిన యెడల వేలం నిలిపి వేయబడును. అయితే సదరు మొత్తమును వేలం తేదికి ముందురోజు సూర్యాస్తమయంలోగా (అనగా ది 25-03-2014 సూర్యాస్తమయం లోగా) గుప్తముగా చెల్లించవలసి వుంటుంది.

7. ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను చట్టం, 1957 యొక్కసెక్షన్ 17-సి ప్రకారం రెవిన్యూ రికవరి చట్టం క్రింద జిల్లా కలెక్టరుకు వున్న అధికారములన్నీ వాణిజ్య పన్నుల ఉప కమీషనరు గారికి దఖలు పరచబడినాయి. కనుక సదరు ఫ్యాక్టరీ యొక్క వేలం అమ్మకము విజయవాడ రెండవ డివిజన్ వాణిజ్య పన్నుల ఉప అధినేత, విజయవాడ-2 వారిచే ధృవీకరించబడిన అనంతరమే చెల్లుబాటు అవుతుంది. సదరు అమ్మకం ధృవీకరించబడుటకు చట్టం ప్రకారం 30 దినములు వ్యవధి యివ్వబడినది. ఆ గడువులోగా సదరు వేలం అమ్మకము కారణంగా నష్టపోయే అవకాశం వున్న వ్యక్తులు ఉప అధినేత గారికి వ్రాత పూర్వకముగా అప్పీలు చేసుకొనవచ్చును. అమ్మకము ధృవీకరించబడిన తరువాత వాణిజ్య పన్నుల ఉప అధినేత చేత చేవ్రాలు చేయబడి సీలు వేయబడిన అమ్మకపు ధృవపత్రము కొనుగోలుదారునకు జారీచేయబడుతుంది.

8. సదరు ఫ్యాక్టరీ ఆస్థికి సంబంధించి గాని, దాని వలన మరియు పరిమాణములకు సంబంధించి గాని యిందు యివ్వబడిన వివరములలో ఏమైనా పొరపాటులు దొర్లినట్లయితే అందుకు ప్రభుత్వం వారు ఎంతమాత్రమూ బాధ్యులు కారని స్పష్టముగా గ్రహించవలసి యున్నది.

వేలం పాటలో అమ్ముటకు ప్రతిపాదించబడిన మెస్సర్స్ కృష్ణా ఆగ్రో ఫ్యూరల్ కెమికల్స్ (ప్రై.) లిమిటెడ్, వీరవల్లి (మేనేజింగ్ డైరెక్టరు శ్రీ మత్తి కృష్ణమూర్తి తండ్రి నాగయ్య) వారి ఫ్యాక్టరీ వివరములు.

1) ఆస్తివున్న గ్రామము : వీరవల్లి
2) మండలము : బాపులపాడు మండలము
3) జిల్లా : కృష్ణా
4) ఆర్.ఎస్. నెం. : 83/1, 83/2,మరియు83/3
5) అంచనా భూపరిమాణం: య. 5-00 సెంట్లు
6) స్థలం యొక్క మార్కెట్ విలువ : సుమారు య. 5-00 సెం. విస్తీర్ణం గల భూమి యకరం ఒకటికి రూ.48,00,000/- చొప్పనరూ. 2,40,00,000/-
7) ఫ్యాక్టరీ మరియు ఆవరణల యొక్క అంచనా విలువ : రూ. 2,40,00,000/-

9. హద్దులు:

ఒకటవ భూ ఖండము: బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామములోని రెవిన్యూ సర్వే నెం. 83/3లో గల మొత్తము భూమి య. 4-56 సెం.లలో య.0-28 సెంట్ల భూమి.

ఉత్తరం : మత్తి నాగయ్యగారి కుమారుడు మత్తి కృష్ణమూర్తిగారి భూమి.

దక్షిణం : మత్తి నాగయ్యగారి కుమారుడు మత్తి కృష్ణమూర్తిగారి భూమి.

తూర్పు : వేలేరు నుండి వీరవల్లికి వెళ్ళు రహదారి

పడమర : మత్తి నాగయ్యగారి కుమారుడు మత్తి కృష్ణమూర్తిగారి భూమి.

రెండవ భూ ఖండము: బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామములోని రెవిన్యూ సర్వే నెం. 83/3లో గల మొత్తము భూమి య. 4-56 సెం.లలో య. 2-00 సెంట్ల భూమి.

ఉత్తరం : లంకా సీతారామదాసు తదితరుల భూమి

దక్షిణం : మత్తి నాగిరెడ్డి గారి భార్య శ్రీమతి ద్రోణావతిగారి భూమి.

తూర్పు : వేలేరు నుండి వీరవల్లికి వెళ్ళు రహదారి

పడమర : లేటు దుట్టా సీతారామయ్యగారి కుమారుడు దుట్టా శ్రీనివాసరావుగారి భూమి.

మూడవ భూ ఖండము: బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామములోని రెవిన్యూ సర్వే నె. 83/1 మరియు 83/2లలో గల మొత్తము భూమి య. 2-38 సెం.లలో య. 0-72 సెంట్ల భూమి.

ఉత్తరం : దుట్టా శ్రీనివాసరావు తదితరుల భూమి

దక్షిణం : దుట్టా శ్రీనివాసరావు తదితరుల భూమి

తూర్పు : మత్తి నాగయ్యగారి కుమారుడు మత్తి కృష్ణమూర్తిగారి భూమి.

పడమర : దుట్టా శ్రీనివాసరావు తదితరుల భూమి

నాల్గవ భూ ఖండము: బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామములోని రెవిన్యూ సర్వే నె. 83/3లో గల మొత్తము భూమి య. 4-56 సెం.లలో య. 2-00 సెంట్ల భూమి.

ఉత్తరం : లంకా సీతారామదాసు తదితరుల భూమి

దక్షిణం : మత్తి నాగిరెడ్డిగారి భార్య శ్రీమతి ద్రోణావతిగారి భూమి

తూర్పు : వేలేరు నుండి వీరవల్లికి వెళ్ళు రహదారి

పడమర : లేటు దుట్టా సీతారామయ్యగారి కుమారుడు దుట్టా శ్రీనివాసరావుగారి భూమి.

10. బాకీపడ్డ మొత్తం: ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను చట్టం 1957 క్రింద పన్నుగా 1996-97 మరియు 2001-2002 సం.లకు గానూ రూ. 72,876/- మరియు కేంద్ర అమ్మకం పన్ను చట్టం 1956 క్రింద పన్నుగా 1997-98 నుండి 2002-2003 వరకు (6సం.లకు) మరియు 2005-2006 నుండి 2008-2009 వరకు (4సం.లు) మొత్తం 10 సం.లకు గానూ రూ. 40,30,364/-లు మరియురెవిన్యూ రికవరి చట్టం 1864 క్రింద చెల్లించవలసిన మొత్తం బకాయి రూ. 41,03,240/-లు (అక్షరముల నలబై ఒక్క లక్షల మూడు వేల రెండువందల నలుబది రూపాయలు మాత్రము) మరియు అందుపై వేలం తేది వరకు చెల్లించదగు వడ్డీ, జప్తు తేది నుండి ఫ్యాక్టరీ వారు గ్రామ పంచాయితి, రెవిన్యూ శాఖ మరియు విద్యుత్ శాఖలకు చెల్లించవలసిన బకాయిలు మరియు జప్తు మరియు వేలం నిర్వహణకు అయిన ఖర్చులు వగైరాలు రాబట్టుకొనబడును.

ఇంకను పై వేలము అమ్మకమును గురించి ఏమైనా వివరములు, వివరణలు పొందగోరు, విచారణలు చేయగోరు వ్యక్తులు ఏ పని దినమలలోనైనా పని గంటలలో క్రింది సంతకందారు అధికారిని ఉయ్యూరులోని కాటూరు రోడ్డులో గల వాణిజ్య పన్నుల అధికారి, ఉయ్యూరు వారి కార్యాలయములో వ్యక్తిగతంగా కలిసిగాని లేక 08676-233209 సెల్ నెం: 9949990263రుకు ఫోన్ చేసి కాని సమాచారం పొందగలరు.

నోట్: భూమిని మొత్తముగానూ లేక యూనిట్‌వారీగానూ అమ్మబడును. (గజెట్ - 4 ప్రకారము భూమిని యూనిట్ వారిగా).

శ్రీమతి యం. శ్రీలక్ష్మీ,
ఉప వాణిజ్య పన్నుల అధికారి-1
ఉ య్యూ రు.

ఉయ్యూరు,
10వతేది, ఫిబ్రవరి నెల, 2014.

ముద్రణ కమీషనరుగారిచే ప్రభుత్వ ప్రాంతీయ ముద్రణాలయము, విజయవాడనందు ముద్రించబడి, జిల్లా కలెక్టరుగారిచే ప్రచురించబడినది.